# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :137 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది:శనివారం 02-08-2025 పేజీలు:4 వెల: 2.00


## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

హైదరాబాద్,సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లభించిన భారీ ఊరట



హైదరాబాద్,: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హైకోర్టు నుంచి ఊరట లభించింది. ఆయనపై ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న పరువు నష్టం కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో సీఎం రేవంత్‌కు తాత్కాలికంగా ఓ న్యాయ విజయం లభించినట్లైంది.

వివాదాస్పద ప్రసంగం.. కోర్టులో కేసు

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే వివాదానికి కేంద్రంగా మారాయి. ఆ సభలో, "బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను రద్దు చేస్తుంది," అని చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు.

పరువు నష్టం దావా.. ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ

రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. దీనిపై కోర్టు విచారణ ప్రారంభించింది. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణను కొనసాగిస్తోంది. కేసు క్రమంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో కొంతమంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు.

హైకోర్టును ఆశ్రయించిన రేవంత్ రెడ్డి

ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ కొనసాగుతున్న తరుణంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు రాజకీయ స్వార్థాలతో దాఖలు చేయబడినదేనని పేర్కొంటూ విచారణను నిలిపివేయాలని కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన తెలంగాణ హైకోర్టు, ఆయన వాదనలకు అనుకూలంగా స్పందించి, కేసును కొట్టివేయనున్నట్లు తీర్పు వెలువరించింది.

## నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం ఎందుకు నోరు మెదపడం లేదు..?

హైదరాబాద్ : గోదావరిపై బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని ఏపీ మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.బనకచర్లపై నారా లోకేశ్ రేవంత్ రెడ్డి బలం చూసుకొని మాట్లాడుతున్నాడు. బీజేపీ మా చేతుల్లో ఉంది.. మేం ఏం చెప్తే అది చేస్తారని ధైర్యంతో.. ఆడిందే ఆట.. పాడిందే పాట అనే ఒక ధైర్యంతో మాట్లాడుతున్నారు. లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. మీ చీఫ్ సెక్రటరీ గోదావరి బనకచర్ల ఎజెండాలో ఉంటే మీటింగ్ రాం అని లేఖ రాస్తారు. మీరేమో రాత్రికి రాత్రి ఢిల్లీకి పోయి మొదటి అంశం గోదావరి బనకచర్ల ఉంటే కూడా ఆ మీటింగ్‌లో పాల్గొంటారు. కమిటీ వేయడానికి ఒప్పుకుని వస్తారు. మీ ధైర్యం చూసుకొని లోకేశ్ మాట్లాడారు. ఎవడు అడ్డొచ్చిన కట్టి తీరుతాం అని లోకేశ్ అంటున్నారు. మరి నారా లోకేశ్ వ్యాఖ్యలపై ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరు మూసుకుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.రేవంత్




రెడ్డేమో బనకచర్ల కడుతమంటే కదా నేను అడ్డు చెప్పేది అని అంటున్నాడు. కట్టి తీరుతా అనుమతులు తెస్తా అని లోకేశ్ మాట్లాడుతుంటే.. అడ్డు పడటం లేదు. ఈ మాటలను చూస్తుంటే రేవంత్ ఆల్రెడీ గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నాడు. లోకేశ్ ఏ ధైర్యంతో బనకచర్లపై బరితెగించి మాట్లాడుతున్నాడు. అంటే సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ బీజేపీలు డూడూ బసవన్నల మాదిరి తలూపడం వల్లే లోకేశ్ అంత ధైర్యంగా మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## డాక్టర్ నమ్రత సంచలన వ్యాఖ్యలు..త్వరలో నిజం బయటపెడతా

హైదరాబాద్ నగరాన్ని కుదిపేస్తున్న సరోగసి అక్రమాల కేసులో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గోపాలపురం పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఆమెను అరెస్ట్ చేసి 5 రోజులపాటు పోలీసు కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన అనంతరం గాంధీ ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె తాను ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేసి కేసు పెట్టించాడని పేర్కొన్నారు. "తప్పు చేసినది నేనే అయితే చట్టం ముందు తల వంచుతాను, కానీ నేను నిర్దోషిని. త్వరలో అన్ని విషయాలు బయటపెడతాను" అని డాక్టర్ నమ్రత స్పష్టం చేశారు.

సరోగసి అక్రమాల ఆరోపణలు

పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం, డాక్టర్ నమ్రత సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా అనేక అక్రమాలు నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏజెంట్ల సహకారంతో అసోం రాష్ట్రానికి చెందిన మహిళల నుంచి పసిపిల్లలను కొనుగోలు చేసి, అవి సరోగసి పేరుతో దంపతులకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో చట్టపరమైన మార్గాలను పూర్తిగా పక్కనబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, వీర్యం, అండాలు నిబంధనలకు విరుద్ధంగా సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారని కూడా ఆరోపణలు వెలువడ్డాయి.



రాష్ట్రవ్యాప్తంగా కలకలం

ఈ ఘటన వెలుగులోకి రావడంతో సరోగసి నియమావళిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. సంతానం కోసం ఎంతో ఆశతో, ఉన్న దంపతులను మోసగించి, చట్టవిరుద్ధంగా సరోగసి వ్యాపారం నడపడం పట్ల పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సరోగసి సెంటర్లపై నిరంతర తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల..




న్యూఢిల్లీ,జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన దేశ అత్యున్నత స్థానం ఉపరాష్ట్రపతి పదవి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా షెడ్యూల్ ప్రకటించింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ నిర్వహించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుంది. అదే రోజు కౌంటింగ్ ఉండనుంది. ఇందుకు సంబంధించి ఈ నెల 7న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల సమర్పణకు ఆగస్టు 21న తుదిగడువు, ఆగస్టు 22 వరకూ పరిశీలన ఉంటుంది. నామినేషన్ ఉపసంహరణకు ఆగస్టు 25 వరకూ గడువు ఇచ్చారు.

ధన్‌ఖడ్ రాజీనామా..

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఆయన రాజీనామాతో దేశంలో అత్యున్నత స్థానం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది.

ఉపరాష్ట్రపతి రేసులో..

తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చనడుస్తోంది. అయితే, ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరుకూడా రేసులోకి వచ్చింది. దీంతో ఈ పదవి చేపట్టబోయేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.

## లగచర్ల పరిహారమే కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని మంత్రికి వినతి



మక్తల్ : లగచర్ల రైతులకు ఇస్తున్న పరిహారమే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులకు ఇవ్వాలని భూ బాధితులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి(కి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. భూ బాధితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామరెడ్డిమాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కాట్రేపల్లి నుంచి నారాయణపేట జిల్లాలోని కాన్కుర్తి గ్రామం వరకు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ ఎత్తిపోతల వల్ల భూముల కోల్పోతున్న రైతులకు, మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే, భూ సేకరణ చేపట్టాలని మరోమారు మంత్రిని కోరారు. అధికారులు రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా, రైతులకు తెలియకుండానే రైతుల పొలాల్లోకి వచ్చి సర్వేలు చేయడం, రైతుల వద్ద అవార్డు కాపీలపై బలవంతంగా సంతకాలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో చేపడుతున్న పారిశ్రామిక కారిడార్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఏ విధంగా పరిహారం చెల్లిస్తున్నారో, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే రైతన్నలకు సైతం అదే విధంగా పరిహారం అందించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు తప్ప, స్పష్టమైన పరిహారంపై ఎలాంటి హామీ ఇవ్వలేదని వాపోయారు.భూముల కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా న్యాయమైన పరిహారం వస్తే తప్ప, భూములు ఇవ్వబోమని స్పష్టం చేశారు. మంత్రికి వినతి పత్రం అందించిన వారిలో సింగారం, కాన్కుర్తి, పేరపల్ల, మల్ రెడ్డి పల్లి,కాచివార్, కాట్రేపల్లి గ్రామ రైతులు గోపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,జిలాని,తరుణ్ రెడ్డి, రాజు గౌడ్, మచ్చేందర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు, రాధాకృష్ణ లతోపాటు అన్ని గ్రామాల రైతులు ఉన్నారు.

## రష్యాతో భారత్ చమురు బంధమే.. మాకు చికాకు తెప్పించే అంశం

వాషింగ్టన్, రష్యాతో భారత్ చమురు బంధమే.. న్యూఢిల్లీతో చర్చల్లో తమకు చికాకు తెప్పించే అంశమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్ కొంటున్న చమురుతోనే పుతిన్.. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇదే మతను ఇబ్బందిపెట్టే అంశమని స్పష్టం చేశారు.ఫాక్స్ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మార్కో రూబియో మాట్లాడుతూ.. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లే ఉక్రెయిన్‌లో మాస్కో యుద్ధ ప్రయత్నాలను నిలబెట్టడానికి సాయపడుతోంది.

భారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి భారత్‌కు ఉంది. అయితే, రష్యాపై పలు దేశాల ఆంక్షల వల్ల అక్కడ భారత్‌కు చమురు చౌకగా లభిస్తోంది. దీంతో న్యూఢిల్లీ తమ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురును తక్కువ ధరకు కొనుగోలు చేస్తోంది. దురదృష్టవశాత్తూ భారత్ చమురు కొనుగోలు వల్లే రష్యాకు నిధులు సమకూరుతున్నాయి. వాటిని మాస్కో. ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం వాడుకుంటోంది. ఇదే భారత్‌తో చర్చల్లో అమెరికాకు



చికాకు తెప్పించే అంశం. ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలోనూ 100 శాతం సమయాన్ని కేటాయించడం సాధ్యంకాదు. ' ఇబ్బందిపెట్టే అంశం.

## తొందరలోనే జైలుకెళ్లాలి.. సూట్‌కేసు రెడీ చేస్కో..

నెల్లూరు: నెల్లూరులో పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపడ్డారు. చంద్రబాబు బావిలో దూకడం కాదు.. నువ్వు నీళ్లు లేని బావిలో పడ్డా.. నువ్వు చేసిన పాపాలు పోవంటూ విమర్శించారు. నువ్వు చేసిన అక్రమాలకు తొందరలోనే జైలుకు వెళ్లాల్సి ఉంటుంది.. సూట్‌కేసు రెడీ చేసుకో అంటూ సూచించారు.రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం.. సీఎం చంద్రబాబు మీద జగన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ప్రకాశ్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తొస్తున్నారని విమర్శించారు. ఆయన చనిపోయి ఇరవై ఏండ్లు అవుతుందని.. ఇంకా ఆయనంటే మీకు భయం పోలేదా అని ఎద్దేవా చేశారు. పరిటాల రవి పేరు ఉచ్చరించకుండా ప్రకాశ్ రెడ్డి సమావేశాలే ఉండటం లేదని విమర్శించారు.పరిటాల రవి హత్యలు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఎందుకు నిరూపించలేకపోయావని ప్రకాశ్ రెడ్డిని సునీత ప్రశ్నించారు. నిత్యం ఇలాంటి అబద్ధాలతో కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడుతున్నా



వని మండిపడ్డారు. చిన్న కేసు ఉంటేనే అడ్రస్ లేకుండా పోతావు.. నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను ఎందుకు రెచ్చగొడతావమని మండిపడ్డారు. ఈ 45 రోజులు ఎక్కడ దాక్కున్నావని నిలదీశారు. పరిటాల రవి కుటుంబం గురించి మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తొందరలోనే జైలుకెళ్లాలి.. సూట్‌కేసు రెడీ చేస్కో.. జగన్‌కు పరిటాల సునీత కౌంటర్ నెల్లూరులో పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండిపడ్డారు.

## నితీష్‌కుమార్‌కు షాక్!.. బీజేపీ సీఎం అభ్యర్థిని ఫోకస్ చేసే యోచనలో అధిష్టానం!



పాట్నా:బీహార్‌లో ఏడాది చివరి కల్లా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది.ఇక అన్ని పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అన్ని పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు.అయితే తాజాగా వెలువడిన సర్వేలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు ప్రజాదారణ తగ్గినట్లు తెలుస్తోంది. బీహార్ ఎన్నికల స్టేట్ వైబ్ సర్వే ఆఫ్ బీహార్ ఎలక్షన్స్ 2025 (కుల-సమాజ వారీ ఓటింగ్) ప్రకారం 25 శాతం మందే నితీష్ కుమార్‌ను తదుపరి ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌నే ప్రథమ స్థానంలో ఉన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిగా చూడాలని 32.1 శాతం ప్రజలు కోరుకుంటున్నారు. ఇక నితీష్ వైపున 38 శాతం ఎస్టీలు, 27 శాతం ఎస్సీ, ముస్లింలు, 24 శాతం ఉన్నత తరగతి హిందువులు, 21 శాతం ఓబీసీలు ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 50 శాతం మంది ముస్లింలు తేజస్వి యాదవ్ వైపే ఉన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారు.ఇక రాబోయే ఎన్నికల్లో బీజేపీ సొంత ముఖ్యమంత్రిని చూడాలని అనేక మంది ఓటర్లు కోరుకున్నట్లు సర్వేలో తేలింది. 33.7 శాతం మంది బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిని కోరుకున్నట్లు తెలుస్తోంది. బీజేపీకి వేరే మార్గం లేకపోతే నితీష్ కుమార్‌ను 23.1 శాతం మందే కోరుకుంటున్నారు.అయితే బీహార్ సమగ్ర అభివృద్ధి కోసం ఏ పార్టీని విశ్వస్తారన్న ప్రశ్నకు మహాఘట్బంధన్‌కు 36.1 శాతం మంది స్వల్ప ఆధిక్యత కనిపించగా.. ఎన్డీఏకు మాత్రం 35.4 శాతం మంది విశ్వసిస్తున్నట్లు చెప్పారు. నితీష్ కుమార్‌కు ప్రజాదారణ దెబ్బతినడంతో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఫోకస్ చేయాలని కమలనాథులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నితీష్ కుమార్ పలుమార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారు. ఈ నేపథ్యంలో కొత్త సీఎం అభ్యర్థిని నిలబెడితే.. తిరిగి అధికారంలోకి రావొచ్చని ఎన్డీఏ భావిస్తున్నట్లు సమాచారం.

## సంపాదకీయం

శనివారం 02-08-2025

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రద్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ధి కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్ధిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంపెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# పాఠశాలలా! మృత్యుపాశాలా!!



న్యూఢిల్లీ,రాజస్థాన్ ఝూలవార్ జిల్లాలో పిప్లోడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జులై 25న ప్రార్థన చేస్తుండగా ఘోర విషాదం సంభవించింది. స్కూలు భవనంలో కొంత భాగం కూలిపోయి ఏడుగురి ప్రాణాలను బలిగొంది. అనేక మంది గాయపడ్డారు. విద్యార్థుల్లో చాలా మంది గిరిజన వర్గాలకు చెందినవారు. ఈ స్కూల్ రాష్ట్రానికి ఆగ్నేయ దిశగా మధ్యప్రదేశ్ సరిహద్దులో ఉంది. అలాంటి సంఘటనే మరునాడు నాగపూర్ జిల్లాలో జరిగింది. అయితే ఆ సమయంలో స్కూలు సెలవులో ఉంది. ఈ సంఘటనలతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. పాఠశాలలా లేక మృత్యుపాశాలా! అన్న ఆవేదన వ్యాపించింది. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యుడిఐఎస్‌ఇ) 2023 24 డేటా ప్రకారం రాజస్థాన్‌లోని 70,000 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 84 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ముఖ్యంగా పేద, బడుగు వర్గాల పిల్లలే వీరంతా. ఈ స్కూళ్లలో 8000 పరమ అధ్వానస్థితిలో ఉన్నాయని విద్యావిభాగం అంచనా. అయితే ఈ విధంగా గుర్తించిన స్కూళ్లలో ఝాలవార్(%జీష్ట్రుఖశ్రీఖుఝుతీ అఅ ంఎష్ట్రశీశీశ్రీం%) స్కూలుకు చోటు లేకపోవడం విశేషం. అంటే ఈ స్కూలులో అంతగా సమస్యలు లేవని సరిపెట్టుకున్నట్టు తెలుస్తోంది. సౌకర్యాల కల్పనకు గత రాష్ట్ర రెండు బడ్జెట్‌ల్లో రూ. 650 కోట్లు కేటాయించారు. కానీ ప్రభుత్వ యంత్రాంగంలోని అసమర్థత కారణంగా సరైన చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించుకున్నా ఆ మేరకు ఫలితం కనిపించలేదు. ప్రభుత్వ యాజమాన్య విద్యాసంస్థలపై శ్రద్ధ ప్రస్తుతం తగ్గినందున రాజస్థాన్ లోని విషాదం దేశం మొత్తం మీద మేలుకొలుపు కావాలి. దేశంలోని పాఠశాలల్లో జరుగుతున్న ఇలాంటి విషాద సంఘటనలకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అత్యవసర మార్గదర్శకాలు జారీచేసింది. నివారించదగిన ప్రమాదాలైనప్పటికీ కనీస భద్రతా ప్రమాణాలు లోపించడం వల్లనే విషాద సంఘటనలు జరుగుతున్నాయని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు పాఠశాలల భద్రతను సమీక్షించాలని, భవనాలు శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు లేదా పునర్ నిర్మాణాలు చేపట్టాలని సూచించింది. ఈ సందర్భంగా 2021 లో పాఠశాలల భద్రతపై జారీ చేసిన మార్గదర్శకాలను, అలాగే 2016లో జాతీయ వైపరీత్య నివారణ హెచ్చరికలతోపాటు పాఠశాల భద్రతా ప్రమాణాలను మళ్లీ గుర్తు చేసింది. పాఠశాల భవనాల పటిష్టత, విద్యుద్దీకరణ, అత్యవసర సమయాల్లో బహిష్కరణ ద్వారాలు, అగ్నిప్రమాద నివారణ వ్యవస్థలు ఎలా ఉన్నాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించింది. ప్రమాద సమయాల్లో ఏ విధంగా వ్యవహరించాలో, ఎలా స్వయం రక్షణ పొందాలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తగిన శిక్షణ పొందాలని అప్రమత్తం చేసింది. విద్యార్థుల మానసిక, భౌతిక ఆరోగ్య పరీక్షలు కూడా చేయించాలని సూచించింది. ప్రమాదాలు జరిగినప్పుడు 24 గంటల్లో సంబంధిత అధికారులకు తెలియజేయాలని హెచ్చరించింది. అయితే ఇవన్నీ ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన తరువాతనే అధికార యంత్రాంగం కళ్లు తెరుస్తోంది తప్ప ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం లేదు. విద్యారంగంపై వ్యయం జిడిపిలోని 4.6 శాతం నుంచి 6 శాతం వరకు తక్షణం పెంచాలని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) 2020లో పిలుపునిచ్చింది. మిగతా అవసరాల కన్నా సదుపాయాల కల్పనే ముఖ్యంగా సూచించింది. ఎన్ఇపి 2020 చెప్పుకోదగిన సంస్కరణలు సూచించినప్పటికీ, ఐదేళ్లలో దేశంలోని ప్రాథమిక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మెరుగుపర్చడం చాలా తక్కువగానే జరిగింది. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ మద్దతును స్వయం ఆర్థిక సహాయాన్ని తగ్గించడం వైపే విధానపరమైన ఒత్తిళ్లు ఎక్కువగా వచ్చాయి. ప్రైవేట్ రంగ పెట్టుబడులనే ప్రోత్సహించాయి. యుడిఐఎస్‌ఇ 201920 నివేదిక ప్రకారం దేశంలో 6465 స్కూళ్లకు భవనాలు లేవు. 35 స్కూళ్ల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. 4417 స్కూలు భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. దేశంలో మొత్తం 15,07, 708 స్కూళ్లు ఉండగా, వీటిలో 10,32,570 స్కూళ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలో ఉన్నాయి. 84,362 స్కూళ్లు ప్రభుత్వ సహాయంపై ఆధారపడి నడుస్తున్నాయి. 3,37,499 అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూళ్లు. ఇతర సంస్థల నిర్వహణలో 53,277 స్కూళ్లు నడుస్తున్నాయి. దేశంలోని మొత్తం పాఠశాలల్లో 10% పాఠశాలలకు చేతులు కడుక్కునే నీటి సదుపాయం కూడా లేదు. దీంతో విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాగే 29.967 స్కూళ్లకు తాగునీటి సౌకర్యం లేదు. అన్ని స్కూళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్న నిబంధన ఉన్నప్పటికీ, 201819 లో 2,67,074 స్కూళ్లలో వైద్య పరీక్షలు అసలు జరగకపోవడం శోచనీయం. ఇలాంటి పరిస్థితుల కారణంగా పేద, బలహీన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను బలవంతంగా ప్రభుత్వ ఎయిడెడ్ లేదా ప్రైవేట్ స్కూళ్లకు వ్యయప్రయాసలకోర్చి పంపించక తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యకు రానురాను ఈ కేటాయింపులు తగ్గిపోతున్నాయి. 2021 22 బడ్జెట్‌లో అంతకు ముందు బడ్జెట్ కన్నా 8.3 శాతం కేటాయింపులు తగ్గించారు. విద్యారంగంపై ఈ విధమైన చిన్నచూపు భావిపౌరుల భవిష్యత్తుకే ముప్పు అన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించడం అవసరం.

# 'స్టార్ సర్వీసెస్ ఆన్ మైగేట్' సేవలు ప్రారంభం



హైదరాబాద్,భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ అందుబాటును మరింత అందుబాటులోనికి తీసుకొచ్చే ఒక మార్గదర్శక ప్రయత్నంలో, హైదరాబాద్ నందు ప్రముఖ ఆరోగ్య సంరక్షణ కేంద్రం అయిన స్టార్ హాస్పిటల్స్, భారతదేశపు అగ్రగామి కమ్యూనిటీ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన మైగేట్‌తో కలిసి 'స్టార్ సర్వీసెస్ ఆన్ మైగేట్' సేవల్ని ప్రారంభించింది . ఈ చారిత్రాత్మక కార్యక్రమం 30 జూలై 2025న మధ్యాహ్నం 12:30 గంటలకు నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌లోని ప్రమాణ హాల్‌లో అధికారికంగా ప్రారంభించబడింది. అనంతరం విందు కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ తరహా మొట్టమొదటి కార్యక్రమం, మైగేట్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అధునాతన వైద్య సేవలను నేరుగా గేటెడ్ కమ్యూనిటీలకు తీసుకువస్తుంది, తద్వారా ప్రజలకు శాస్త్రీయ ఆధారిత, సరైన సమయంలో నాణ్యమైన మల్టీ స్పెషాలిటీ సేవలను అందిస్తుంది.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు హాజరు

ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు& వాణిజ్యం, శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు హాజరయ్యారు. గౌరవ అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ప్రత్యేక అతిథిగా మైగేట్ సహ-వ్యవస్థాపకుడు & CBO రోహిత్ జిందాల్. వీరితో పాటు స్టార్ హాస్పిటల్స్ యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ గూడపాటి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ మేడక్కర్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి మరియు కమ్యూనిటీ-కేంద్రీకృతంగా మార్చాలన్న స్టార్ హాస్పిటల్స్ లక్ష్యాన్ని వారు పునరుద్ఘాటించారు.

ఇక మీ ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ

ఈ చారిత్రాత్మక భాగస్వామ్యం, 30కి పైగా స్పెషాలిటీలలో స్టార్ హాస్పిటల్స్ వైద్య నైపుణ్యాన్ని హైదరాబాద్‌లోని 1,800కి పైగా నివాస కమ్యూనిటీలు, 5 లక్షలకు పైగా కుటుంబాలలో మైగేట్, విస్తృతమైన స్థానిక నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తుంది. భారతదేశంలో మొట్ట మొదటిసారిగా, అత్యవసర పరిస్థితుల్లోనే కాకుండా రోజువారీ జీవితంలో ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఒక హాస్పిటల్ సమూహం, కమ్యూనిటీ మొబైల్ అప్లికేషన్ ప్లాట్ ఫామ్ కలిసి పనిచేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం గౌరవనీయ మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "ఒక ప్రగతిశీల సమాజం మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తుంది. స్టార్ హాస్పిటల్స్, మైగేట్ మధ్య ఈ భాగస్వామ్యం ఆరోగ్య సంరక్షణలో ఉన్న అంతరాలను తగ్గించడంలో సాంకేతికత, శక్తికి నిదర్శనం. ఇది తెలంగాణ డిజిటల్ ప్రజారోగ్యంలో అగ్రగామిగా నిలవడానికి కట్టుబడి ఉంది. ఈ చొరవ మిమ్మల్ని ఆ లక్ష్యానికి మరింత దగ్గర చేస్తుందని" అన్నారు. "కమ్యూనిటీ-కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ ఇప్పుడు ఒక ఆకాంక్ష కాదు, అది ఒక అవసరం. ఈ చొరవ శేరిలింగంపల్లి, చుట్టుపక్కల నివాసితులు వారి రోజువారీ ఆరోగ్య ప్రయాణంలో మరింత సిద్ధంగా, సమాచారంతో, మద్దతుతో ఉండేలా చేస్తుందని గౌరవనీయ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ తెలిపారు. మైగేట్ సహ-వ్యవస్థాపకుడు %& CBO% శ్రీ రోహిత్ జిందాల్ గారు మాట్లాడుతూ.. "మైగేట్‌లో, మేము కమ్యూనిటీలకు ప్రధానమైన రోజువారీ అనారోగ్య పరిష్కారాలతో సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, ఆరోగ్యం అత్యంత ఆవశ్యకమైన వాటిలో ఒకటి. స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తో మా భాగస్వామ్యం, ఆరోగ్యం కేవలం అత్యవసర అవసరం కాకుండా కమ్యూనిటీ జీవనంలో ఒక అంతర్భాగంగా మారేలా చేస్తుందని" అన్నారు.

కమ్యూనిటీ హెల్త్‌లో ఒక నూతన అధ్యాయం

ఈ భాగస్వామ్యం ఆవిష్కరణల ద్వారా ఆరోగ్యకరమైన, మరింత అనుసంధానించబడిన పరిసరాలను నిర్మించడంలో ఇరు సంస్థల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ నాయకులు, బీమా సంస్థలు మరియు పౌర భాగస్వాములు ఈ నమూనాను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణ ఆరోగ్య వ్యవస్థల కోసం ఒక విస్తరించదగిన నమూనాగా స్వాగతించారు. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్స్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ గోపీచంద్ మన్నం మాట్లాడుతూ ''స్టార్ హాస్పిటల్స్ అధునాతన స్పెషాలిటీలలోనైనా లేదా ఇప్పుడు కమ్యూనిటీకి సేవలను అందించే విధానాన్ని పునర్నిర్వచించడంలోనైనా ఎల్లప్పుడూ ముందుండి నడిపించింది. మైగేట్‌తో, మా ఆరోగ్య సంరక్షణను ప్రజల రోజువారీ జీవితాల్లోకి తీసుకువెళ్తున్నామని" అన్నారు. స్టార్ హాస్పిటల్స్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ రమేష్ గూడపాటి గారు మాట్లాడుతూ "ఆరోగ్య సంరక్షణ యొక్క భవిష్యత్తు నివారణ, సామీప్యతపై ఆధారపడి ఉంటుంది. ఈ భాగస్వామ్యం సంక్షోభం తలెత్తక ముందే ప్రాణాలను రక్షించే సమాచారాన్ని, సంరక్షణను నివాసితుల చేతుల్లోకి చేర్చడానికి మాకు వీలు కల్పిస్తుందని" అన్నారు. స్టార్ హాస్పిటల్స్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ రాహుల్ మేడక్కర్ మాట్లాడుతూ "ఈ చొరవ కేవలం సేవల విస్తరణ మాత్రమే కాదుబీ ఇది ఆరోగ్య అవసరాలను ముందుగా ఊహించడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, పట్టణ శ్రేయస్సును మార్చడం దిశగా ఒక వ్యూహాత్మక ముందడుగు" అని అన్నారు. 'మైగేట్‌పై స్టార్ సేవలు' తో, ఆరోగ్య సంరక్షణ కేవలం ఆసుపత్రి సందర్శన కంటే ఎక్కువగా, అది ఒక జీవన విధానంగా మారుతుంది. ఈ మొట్టమొదటి భాగస్వామ్యం భారతీయ ఆరోగ్య సంరక్షణలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇక్కడ సాంకేతికత, కమ్యూనిటీ, వైద్య నైపుణ్యం కలిసి అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారిస్తాయి.

# స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

హైదరాబాద్,ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్ర భాష్యాలు చెబుతున్నారని అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు వారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది వారే. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం అన్నారు.

# వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు-కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కొస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రక్షాళన దిశగా అడుగులు

హైదరాబాద్,తెలంగాణ బీజేపీలో సంప్రదాయంగా కొనసాగుతున్న పాత నేతల పెత్తనం పోగొట్టి ప్రక్షాళన చేయడం సాధ్యమేనా..? ఇప్పటికైనా పార్టీలో చేరుతున్న ముఖ్య నేతలతో కొత్త కమిటీలు వేస్తారా..? లేక ప్రస్తుతమున్న కమిటీలనే కొనసాగిస్తారా..? కనీసం కమిటీల్లోనైనా కొత్త నేతలకు అవకాశం ఇస్తారా..? లేక కొత్త నేతలు పనికి రారని పాత వారితోనే బండి నడిపిస్తారా? అసలు టీ బీజేపీలో నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మార్క్ ఎలా ఉండబోతుంది..?

తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు

తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయంటున్నారు. ప్రస్తుతమున్న కార్యవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు కాబోతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకు రాష్ట్ర బీజేపీ పెద్దలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంట. ఆ క్రమంలో కొత్త కార్యవర్గం కూర్పు ఎలా ఉండబోతుందా అన ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

స్టేట్ చీఫ్‌ని ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు

కొత్త కమిటీల ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో ఆశావహులు స్టేట్ చీఫ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా, రాష్ట్ర కమిటీలో స్థానం కోసం ఆశావహులు క్రమంగా పెరుగుతుండటంతో తమకు అవకాశం వస్తుందో..? లేదోననే ఉత్కంఠ నేతల్లో మొదలైంది. కనీసం కమిటీల్లో అయినా కొత్త నేతలకు అవకాశం కల్పిస్తారా..? లేక మొండిచేయి చూపుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి విధేయుడిగా ఉన్న రామచంద్రరావుకు అధిష్టాన పెద్దలు పట్టం కట్టారు. మరి నూతనంగా ఏర్పాటు కాబోతున్న కమిటీల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది..

కమిటీల్లో తమ మార్క్ చూపించుకున్న కిషన్, సంజయ్

అధ్యక్షుడిగా బండి సంజయ్ తప్పించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించారు. కిషన్ రెడ్డి వచ్చాక కమిటీలో పలు మార్పులు జరిగాయి. బండి సంజయ్ ముద్రపడిన పలువురిని తప్పించి కిషన్ రెడ్డి తన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కమిటీల్లో తమ మార్క్ చూపించారని గతంలో చెప్పుకున్నారు. మరి ఈ కొత్త కార్యవర్గం అంశంలో రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా? లేదా..? అనేది సస్పెన్స్ గా మారింది. అయితే స్టేట్ చీఫ్‌గా పార్టీలోని పాత నేతకు అవకాశం ఇవ్వడంతో ఇప్పటికే రచ్చ పీక్ స్టేజీకి చేరుకుంది.

కొత్త వారికి అవకాశం కల్పించాలంటున్న నేతలు

కనీసం కమిటీలోనైనా కొత్త వారికి అవకాశం కల్పించాలని వలస నాయకులు ఆశిస్తున్నారు. పార్టీ బలోపేతం అవ్వాలన్నా, పార్టీలో చేరికలు పెరగాలన్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పలువురు చెబుతున్నారు. అంతేకాదు కొత్త నేతలను బుజ్జగించేందుకయినా కమిటీల్లో చోటు కల్పిస్తారని పలువురు భావిస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా రాష్ట్ర పార్టీ స్పష్టంగా పార్టీ పదవులు పాత వారికేననే ధోరణితో ఉందంట. పాత వారయితేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని, చేరికలు సైతం పెరుగుతాయన్న అంచనాల్లో కమలం పార్టీ ఉన్నట్లు సమాచారం. కొత్త వారికి రాజకీయ పదవుల్లో మాత్రం అవకాశం

# నగల కోసం ప్రజలు వెతుకులాట

బీజింగ్,చైనాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో చాలాచోట్ల మెరుపు వరదలు సంభవించాయి. షాంగ్జీ ప్రావిన్స్‌లో వరదల కారణంగా ఓ నగల దుకాణంలో నుంచి బంగారం, వెండి ఆభరణాలు కొట్టుకుపోయాయి. దీంతో వాటిని వెతికేందుకు వీధుల్లో స్థానికులు పోటీపడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కొందరు ఈ పని కోసం వానలో తడుస్తూ వెతకడం మొదలు పెట్టారు. షాపు ముందు నుంచి కాలువలా వెళ్లిన చోటల్లా వెతుకుతూ కనిపించారు. షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీ–లో జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం సముద్రతీరానికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ స్థానికంగా ఉన్న లావోఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే ఉదయం సిబ్బంది తెరిచారు. అప్పటికే భారీ వర్షాలతో ఆ ప్రాంతమంతా జలమయమైంది. చూస్తుండగానే వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉద్ధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్ బాక్స్ కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన వాటిల్లో బంగారు హారాలు, గాజులు, ఉంగరాలు, చెవి దుద్దులు, వజ్రపు ఉంగరాలు, వెండి ఆభరణాలు ఉన్నట్లు– దుకాణ యజమాని తెలిపారు. సేఫ్ బాక్సుల్లో రీసైకిల్ చేసిన బంగారంతో పాటు భారీగా నగదు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు– తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందని వెల్లడించారు. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. కొందరు స్వచ్ఛందంగా తమకు దొరికిన ఆభరణాలను వెనక్కి ఇచ్చేశారని దుకాణ యజమాని తెలిపారు. ఇప్పటివరకు కేజీ బంగారం తమ వద్దకు చేరిందన్నారు. రోజులు గడుస్తున్నా మిగతా బంగారం కోసం స్థానికులు వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరుకూడా రంగంలోకి దిగడం విశేషం.

# రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

హైదరాబాద్,సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లోంగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేస్ నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు– చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు– బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు– ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు– రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలను మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగలిగే సామర్థ్యం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷–లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమ్ లిమి–టెడ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ–ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం–నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

# బీజేపీ సింగిల్...

హైదరాబాద్,తెలంగాణాలో రాజకీయ సన్నివేశం ఇప్పట్లో మారే అవకాశం కనిపించడం లేదు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా ఉందో అదే పరిస్థితి కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో అధికార బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్ సీపీఐతో పొత్తు పెట్టుకుని బరిలోకి దిగింది. బీజేపీ జనసేనతో కలసి పోటీ చేసింది. తెలుగుదేశం పోటీకి దూరంగా ఉంది. మీ ముక్కోణం పోరులో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.

మళ్లీ అదే సీన్ రిపీట్ :

దాదాపు రెండేళ్ల తరువాత జుబ్లీ హిల్స్ ఉప పోరుతో రాజకీయ సన్నివేశం అలాగే ఉండేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉంది. దాంతో అనేక అడ్వాంటేజెస్ ఆ పార్టీకి ఉంటాయి. బీఆర్ఎస్ అయితే పార్లమెంట్ లో పోగొట్టుకున్న దానిని అసెంబ్లీ ఉప పోరుతో దక్కించుకోవాలని చూస్తోంది. పైగా సిట్టింగ్ సీటు కూడా దాంతో పట్టుదలగా పోరాడే ప్రయత్నం చేస్తోంది. ఇక బీజేపీ అయితే జనసేనను సైతం పక్కన పెట్టి ఈసారి సింగిల్ గానే పోటీకి దిగాలని నిర్ణయించింది.

టీడీపీ మాటేంటి :

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుంది అని ఆ పార్టీ తెలంగాణా అధ్యక్షుడు రామచంద్రరావు ఇప్పటికే ప్రకటించారు. స్థానిక ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల దాకా టీడీపీతో పొత్తులు ఉండవని కూడా తేల్చేశారు. అయితే జూబ్లీహిల్స్ విషయంలో టీడీపీ సంగతేంటి అన్న చర్చ నడుస్తోంది నిజం చెప్పాలీ అంటే ఇక్కడ టీడీపీకి బలం బాగానే ఉంది. ఆ పార్టీ 2014లో పోటీ చేస్తే 50 వేల పై దాటి ఓట్లు వచ్చాయి. 2018లో పోటీ చేయకుండా కాంగ్రెస్ కి ఇక్కడ మద్దతు ఇచ్చింది. దాంతో టీడీపీ పోటీకి దిగకపోతే ఓట్లు ఏ వైపు అన్న చర్చ వస్తోంది.

కమలం బలం పెరిగిందా :

మరో వైపు చూస్తే 2023లో జరిగిన ఎన్నికల్లో పాతిక వేల పై చిలుకు ఓట్లను బీజేపీ సాధించింది. ఆ పార్టీ మూడవ స్థానంలో నిలిచింది. సహజంగా అర్బన్ లో బీజేపీకి బలం ఉంటుంది అయితే జూబ్లీ హిల్స్ లో మాత్రం బీజేపీతో పాటుగా టీడీపీకి బలం ఉంది. ఆ పార్టీతో పొత్తు ఉంటే కనుక బీజేపీకి అది కలసి వస్తుందని అంటున్నారు. అయితే టీడీపీని ఆంధ్రా పార్టీగా బీఆర్ఎస్ ఇప్పటికే చెబుతోంది. బీజేపీ కనుక పొత్తు పెట్టుకుంటే అది బీఆర్ఎస్ కే రాజకీయ లాభాన్ని కలుగచేస్తుంది అని అంటున్నారు. దాంతో బీజేపీ దూరంగా ఉంటోంది అని చెబుతున్నారు.

అంతర్గతంగా సర్దుబాటు :

అయితే టీడీపీ పోటీలో లేకపోయినా అంతర్గతంగా బీజేపీకి ఓటు సాయం చేయవచ్చు అన్న మాట వినిపిస్తోంది. ఎందుకంటే ఎన్డీయేలో ఏపీలో కేంద్రంలో బీజేపీ టీడీపీ కలసి ఉన్నాయి.

# మోదీ దౌత్యం అట్టర్ ఫ్లాప్..



హైదరాబాద్, అనుకొన్నదంతా అయ్యింది. భారత్‌పై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ అధికార పగ్గాలు చేపట్టగానే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. అంతటితో ఆగకుండా రష్యాతో వ్యాపారాన్ని సాకుగా చూపిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీగా పోల్చారు. ఇండియాకు.. పాకిస్థాన్ చమురు విక్రయించే రోజులు వస్తాయంటూ అవహేళన చేశారు. అయినప్పటికీ, విశ్వగురువుగా ప్రచారం చేసుకొనే ప్రధాని నరేంద్ర మోదీ ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. అటు ట్రంప్ వ్యాఖ్యలను, చర్యలను ఖండించట్లేదు కూడా. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మోదీ ప్రయత్నించినా..

ఈ ఏడాది ఫిబ్రవరి 13న అమెరికాలో పర్యటించిన ప్రధాని మోదీ.. భారత్‌పై అమెరికా టారిఫ్‌ల అంశాన్ని ట్రంప్‌తో ప్రస్తావించడానికి ప్రయత్నించారు. అయితే, మోదీని వారించిన ట్రంప్.. టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని తెగేసి చెప్పారు. అమెరికా దిగుమతులపై భారత్ అత్యధిక సుంకాలు వేస్తుందని, తాము కూడా అలాగే వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. దీంతో మోదీ మరేమీ మాట్లాడలేదని అక్కడి మీడియాలో వార్తలు వచ్చాయి.

హడావుడిగా గోయల్ వెళ్లినా..

భారత్‌పై పరస్పర సుంకాలు విధిస్తామంటూ తొలుత ఏప్రిల్ 2ను డెడ్‌లైన్‌గా ట్రంప్ ప్రకటించడంతో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మార్చి 3న అన్నికార్యక్రమాలు రద్దు చేసుకొని హడావిడిగా అమెరికాకు బయల్దేరారు. కొద్దిరోజులపాటు అమెరికా ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఒకవైపు గోయల్ అమెరికాతో చర్చలు జరుపుతున్న సమయంలోనే.. సుంకాల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో యూఎస్–ఇండియా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా నుంచి దిగుమతి అయ్యే ప్రీమియం మోటార్ సైకిళ్లపై 20 శాతం మేర, బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించింది. అమెరికాకు చెందిన గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చే యాడ్స్‌పై విధించే 6 శాతం పన్నును రద్దు చేసింది. ఇతర టారిఫ్‌లను సమీక్షించడంతో పాటు రక్షణ పరికరాలను అగ్రరాజ్యం నుంచి కొనుగోలు చేస్తామని హామీనిచ్చింది. అయినప్పటికీ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గని ట్రంప్ భారత్ ఉత్పత్తులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. 'హౌదీ మోదీ', 'నమస్తే ట్రంప్' పేరిట అటు అమెరికాలో ఇటు భారత్‌లో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టి, ట్రంప్ తనకు మంచి మిత్రుడని ప్రచారం చేసుకొన్న మోదీ.. టారిఫ్‌ల విషయంలో సానుకూల ఫలితాలను ఎందుకు సాధించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సుంకాల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని అభిప్రాయపడుతున్నారు.

పాక్ నుంచి భారత్‌కు చమురు.. ట్రంప్ ప్రేలాపన

పాకిస్థాన్‌తో తమకు వాణిజ్య ఒప్పందం కుదిరిందంటూ ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయని అన్నారు. అంతటితో ఆగకుండా భారత్‌పైనా ప్రేలాపనలు చేశారు. భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ, మోదీ ఖండించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డెడ్ ఎకానమీ.. డెడ్ హ్యాండ్

రష్యా–భారత్‌లను ఉద్దేశిస్తూ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకొన్నా తనకు సంబంధం లేదన్నారు. ఈ క్రమంలో రష్యాతో పాటు భారత్ ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీగా అభివర్ణించారు. ఇరు దేశాలు వారి ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకొంటున్నాయని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలను రష్యా మాజీ అధ్యక్షుడు, ఆ దేశ సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ ఖండించారు. ట్రంప్‌ను డెడ్ హ్యాండ్‌గా అభివర్ణించారు. అయితే, భారత్ తరుపున మోదీ ఏమాత్రం నోరు మెదపకపోవడం విమర్శలకు దారితీస్తున్నది.

మోదీకి పెద్ద డ్యామేజీ

ట్రంప్ మోదీకి పెద్ద చిక్కునే తెచ్చి పెట్టారు. టారిఫ్‌ల నిర్ణయంతో ఆయనకు పెద్ద నష్టం జరిగినట్టే. నాకు గుర్తున్నంత వరకూ ఇదే అతి పెద్ద డ్యామేజీ. టారిఫ్‌ల నిర్ణయంతో అమెరికా–భారత్ మధ్య దౌత్య సంబంధాలు తెగిపోతాయని నేను అనడంలేదు గానీ, ఇకపై, అమెరికాతో చేసుకొనే ప్రతీ డీల్‌లో భారత్ ఆచితూచి వ్యవహరిస్తుందని మాత్రం చెప్పగలను.

# అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం

భద్రాచలం,భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు అన్నారు.కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉపఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

# వరంగల్, హనుమకొండ జిల్లాల విలీన రాజకీయం!

హైదరాబాద్,తెలంగాణ లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చర్చ జరిగిన జిల్లాల విభజన అంశం మళ్ళీ తెరపైకి వస్తోంది. దీనికి వరంగల్ జిల్లా కేంద్ర బిందువుగా మారింది. వరంగల్ జిల్లా ఏర్పాటు పట్ల వంద ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన జిల్లాల విభజన ప్రక్రియపై గతం నుంచి ఉన్న భిన్నవాదనల చర్చ తిరిగి ప్రారంభమైంది. తెలంగాణ ఏర్పాటు సమయంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా గత ప్రభుత్వం విభజించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాను అత్యంత 'దారుణం'గా ఆరు జిల్లాలుగా చీల్చివేసి పాత జిల్లాకు ఉన్న ఉనికిని, ప్రతిష్ఠను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశ్నార్థకం చేశారని పలువురు వాదిస్తున్నారు. 'చారిత్రక' వరంగల్ నగరాన్ని రెండుగా చీల్చారని సెంటిమెంట్‌తో కూడిన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలను అన్యాయంగా ఆరుగా విభజించారనే వాదనలో తప్పొప్పులను పక్కన పెడితే ప్రస్తుతం ఉనికిలో ఉన్న వరంగల్, హనుమకొండ జిల్లాలను విలీనం చేయడమే పరిష్కారమంటూ కొందరు ముక్తాయింపు ఇస్తున్నారు. దీనివల్ల వరంగల్ నగరమంతా ఒకే జిల్లాలో భాగం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తెరపైకి రెండు జిల్లాల విలీనం పరిష్కారమా?

తెలంగాణలో జిల్లాలను అశాస్త్రీయంగా, హేతుబద్ధత లేకుండా, ఇష్టానుసారం ఏర్పాటు చేశారని గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. తాము అధికారంలోకి వస్తే జిల్లాల విభజనపై సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుకు బదులు జిల్లాల సంఖ్య తగ్గుతుందనే ఆశ కొందరిలో ప్రారంభమైంది. ప్రధానంగా వరంగల్, హనుమకొండ జిల్లాలను విలీనం చేస్తారనే ప్రచారం కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016 అక్టోబర్ 11న గతంలో ఉన్న 10 జిల్లాలో వరంగల్ జిల్లాను మాత్రమే ఆరు జిల్లాలుగా.. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, జనగామ, ములుగు, భూపాలపల్లిగా విభజించారు. వరంగల్ రూరల్ జిల్లాను ప్రకటించిన ఐదు సంవత్సరాల వరకు అంటే 2021 ఆగస్టు వరకు జిల్లా కేంద్రంలేక రంగూ.. రూపులేకుండా పోయింది. తర్వాత కొద్ది మార్పులు చేర్పులు చేపట్టి వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మార్పుచేసి, వరంగల్ తూర్పును జిల్లా కేంద్రంగా ప్రకటించారు. ఈ జిల్లాకు సంబంధించి అప్పుడూ, ఇప్పుడూ హనుమకొండలోనే జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసి అక్కడి నుంచే పాలన కొనసాగిస్తున్నారు. పాత ఆజంజాహి మిల్లు స్థలంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయి.

జిల్లాల విభజన శాస్త్రీయమేనా!?

నూతన జిల్లాల విభజన శాస్త్రీయంగా జరిగిందా? అనే ప్రశ్నతో పాటు ఏర్పాటుకు సంబంధించి భిన్నవాదనలున్నాయి. ఒక ప్రాతిపదిక అంటూ లేకుండా చేశారనే విమర్శలున్నాయి. స్థానికుల ఒత్తిడికి తలొగ్గి కొన్ని, తమ రాజకీయ ప్రాధాన్యాల్లో మరికొన్ని, నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాలను బట్టి ఇంకొన్ని జిల్లాలు ఏర్పాటు చేశారనే విమర్శలున్నాయి. ఇక కేసీఆర్ లక్కీ నంబర్ ఆధారంగా జిల్లాల విభజన సాగిందనే ఆరోపణలున్నాయి. పూర్వ జిల్లాకు ఉండే వైభవం, రాజకీయ ఐక్యత లేకుండా విభజించారనే విమర్శలున్నాయి. దీనిలో భాగంగానే వరంగల్ ను ఆరు జిల్లాలుగా చేయడం పైన చర్చ ఇప్పటికీ ఉంది. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయి. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపడం వల్ల నగరమంతా ఒక్క జిల్లా పాలన కిందకు వస్తుందేగానీ, మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లా వారసత్వం తిరిగి కొనసాగే అవకాశం ప్రస్తుతం లేదు. ఎందుకంటే ములుగు, జనగామ లాంటి జిల్లాల ఏర్పాటు కోసం ఆ ప్రాంతవాసులు రోడ్డెక్కి సాధించుకున్నారు. ఇప్పుడు ఆ జిల్లాలను విలీనం చేయాలని మాటవరుసకు ఎవరైనా అన్నా%ొ% తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే ముప్పు పొంచిఉంది. మారుమూల ములుగు లాంటి



ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించడంతో ప్రజలకు పాలన అందుబాటులోకి వచ్చి అభివృద్ధికి దోహదం చేసిందనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో కొందరి 'విలీనం' మరి కొందరి అస్థిత్వ ప్రశ్నగా మారింది. ఈ సున్నిత సమస్యను ఎజెండాపైకి తేవడమంటే కొరివితో తలగొక్కోవడమేనంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభజనను సమీక్షిస్తే ప్రయోజనముంటుందేమోగానీ, ఉమ్మడి జిల్లాల వారీగా చర్చిస్తే.. కొందరు వద్దని, కొందరు కావాలని స్థానికంగా విభేదాలు తలెత్తే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వరంగల్ ప్రాంత అభివృద్ధికి చాన్స్?

వరంగల్, హనుమకొండ ప్రాంతాలు ఒకే జిల్లా కింద ఉన్నప్పుడు కూడా వరంగల్ ప్రాంతం తగినంత అభివృద్ధికి నోచుకోలేదనేది బహిరంగ సత్యం. ఇప్పటికీ హనుమకొండ, వరంగల్ ప్రాంతాల మధ్య క్లాస్, మాస్ వివక్ష కొనసాగుతోందనే వాదనలు ఉన్నాయి. కొందరు వరంగల్‌కు వ్యాపార కేంద్రం, మార్కెట్లు ఉన్నాయంటూ కితాబిస్తున్నప్పటికీ తేడా ఉందనేది అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వరంగల్, హనుమకొండ రెండు ప్రాంతాలకు చెందిన వారు కోరుకుంటే జరిగే విలీనాన్ని ఒక్క హనుమకొండ వాసులు మాత్రమే కోరుకోవడం వల్ల ప్రయోజనం లేదంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లాల విభజన జరిగిన ఇన్నేండ్లకు మళ్ళీ కొత్త చర్చలెందుకనీ, రెండు జిల్లా కేంద్రాలుగా, ఒకే నగరంగా అభివృద్ధి చెందితే నష్టమేంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. జిల్లాల అంశం పై రాజకీయ నాయకత్వమే రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తోందనీ, నాయకులకు, ప్రజాప్రతినిధులకు కూడా స్పష్టతలేదనే విమర్శలున్నాయి. దీంతో ఆధిపత్యం, నోరున్నోనిదే మాటనెగ్గుతోందనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం వరంగల్ ప్రాంతం జిల్లా కేంద్రంగా ప్రకటించారు. అయినప్పటికీ జిల్లా కలెక్టరేట్, కార్యాలయాల తరలింపు, జరుగాల్సిన అభివృద్ధి ప్రక్రియ జాప్యమవుతున్నది. ఒక్క కలెక్టరేట్ భవన నిర్మాణం మాత్రమే సాగుతోంది. కొంత ఆలస్యమైనప్పటికీ వరంగల్ జిల్లా కేంద్రంగా మారినందున పురోగతి సాధిస్తుందనే అభిప్రాయం ఉంది. 'లేబర్ ఏరియా' అంటూ ఈ ప్రాంతం పట్ల ఉన్న చిన్న చూపు తొలిగిపోతుందని, అందుకే హనుమకొండ కేంద్రంగా రెండు జిల్లాల 'విలీన' రాజకీయం పట్ల అభ్యంతరం వ్యక్తమవుతోంది. నిజంగా రెండు జిల్లాలుగా విలీనం చేయాల్సిన పరిస్థితి తలెత్తితే ఇంతకాలం సర్కారు కార్యాలయాలకు, యూనివర్సిటీ, ఎన్ఐటీ, కేఎంసీ ఇతర ఉన్నత విద్యాసంస్థలకు, చివరికి సర్కారు కాంప్లెక్సులు, స్టేడియం తదితర సౌకర్యాలపట్ల సాగిన నిర్లక్ష్యాన్ని తొలగించేందుకు వరంగల్ ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలేమిటో తేల్చాలని ముందస్తు షరతు విధిస్తున్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలను విలీనం చేస్తే హనుమకొండ కలెక్టరేట్‌ను ఇతర అవసరాలకు వినియోగించి, వరంగల్ ప్రాంతంలో నిర్మించే కొత్త జిల్లా కలెక్టరేట్ నుంచి పాలన సాగించేందుకు ఒక్క నగరమంటూ సెంటిమెంట్ మాటలు మాట్లాడే విలీనవాదులు ముందుకు వస్తారా? అంటూ సూటిగా ప్రశ్నిస్తున్నారు.

# పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

విజయవాడ,పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు– పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు–లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు– చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

జగన్ కువిమర్శలు మానాలి

# బాబు కాదు..నీవే బావిలో దూకాలి

నెల్లూరు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అలాంటి సీఎంను అభినందించుకున్నా ఫర్వాలేదు కానీ.. ఆయనను శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. గతంలో హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగితే పోలీసుల వైఫల్యం అంటూ ప్రభుత్వంపై నిందలు వేశారని గుర్తు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. గురువారం నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అయితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా.. ముందస్తు చర్యలు తీసుకుంటే ఆంక్షలంటున్నారని వైసీపీ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబును బావిలో దూకాలని వైఎస్ జగన్ అంటున్నారు.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ జగన్ బావిలో దూకాలని పేర్కొన్నారు. జగన్ పర్యటన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చెయ్యి విరగొట్టారన్నారు. ప్రభుత్వాసుపత్రి గోడను సైతం కూలగొట్టారని తెలిపారు. నడి రోడ్డుపై ధర్నాలకు దిగారన్నారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలా అయితేనే ఈ తరహా ఘటనలు పునరావృతం కావని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ వెంట ఉన్న అనుచర గణం వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా కోటంరెడ్డి ఎండగట్టారు. చర్యకు ప్రతి చర్య తప్పకుండా ఉంటు–ందని వారికి సూచించారు. గత ఐదేళ్ల అధికారంలో ఉండి.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు తాము తప్పకుండా సమాధానం ఇస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రశంసించారు. రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ఉండడం వల్లే.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు అందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టీ–డీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. అదే సమయంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా ఎన్నో నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. గత ఐదేళ్లలో టీ–డీపీ సీనియర్ల మీద ఏ విధంగా కేసులు పెట్టావో మరిచిపోయావా అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. గతంలో అక్క, అన్నా అంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చుట్టు– వైఎస్ జగన్ తిరిగారన్నారు. ఆ తర్వాత వారిపై ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో.. అతడిని వైఎస్ జగన్ వెనకేసుకు వస్తున్నాడన్నారు.మీకు ఇంగిత జ్ఞానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడికి, నెల్లూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. టీ–డీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై జగన్ మైనింగ్ ఆరోపణలు చేశారన్నారు. ఇదే మైనింగ్ మీ తాత వైఎస్ రాజారెడ్డి సైతం చేశారని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు.

# ఆ ఇద్దరికీ సవాల్!

హైదరాబాద్, ఉప ఎన్నికకు సిద్ధమవుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం.. బీజేపీలో ఇద్దరు కీలక నేతలకు సవాలుగా పరిణమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉన్నది. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రామచందర్‌రావు ఎంపికైన తర్వాత వస్తున్న తొలి ఎన్నిక కూడా ఇదే.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతితో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం.. బీజేపీలో ఇద్దరు కీలక నేతలకు సవాలుగా పరిణమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉన్నది. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రామచందర్‌రావు ఎంపికైన తర్వాత వస్తున్న తొలి ఎన్నిక కూడా ఇదే. దీంతో ఇక్కడ గెలుపు ఈ ఇద్దరు నాయకులకు ప్రతిష్ఠాత్మకంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ స్థానం నుంచి ఒంటరిగానే పోటీ చేసేందుకు బీజేపీ సిద్ధమవుతున్నది. విజయం కోసం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. గెలిచినా, గెలవకపోయినా ఆశావహులు ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. బీజేపీ నుంచి కూడా కొందరు ముఖ్యులే ఈ స్థానంలో పోటీకి ఆసక్తి చూపుతున్నారు. నోటిఫికేషన్ వెలువడలేదు. కానీ.. ఆలోపే ఇక్కడ ప్రచార కార్యక్రమాలను బీజేపీ మొదలు పెట్టినట్టు కనిపిస్తున్నది. ప్రత్యేకించి ఈ సెగ్మెంట్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ ఫోకస్ పెట్టడం ద్వారా ఇక్కడి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నది. అసెంబ్లీలో తమ సంఖ్యను మరొకటి పెంచుకునేందుక తాపత్రయ పడుతున్నది.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్,,పాక్‌తో కలిసి చమురు నిల్వల అభివృద్ధి



వాషింగ్టన్,భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు. టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# తమిళనాట విజయ్ గెలుపు ఆత్మవిశ్వాసం ఫలిస్తుందా?

చెన్నై:తమిళ సినీ రంగంలో అగ్రతారగా వెలుగొందుతున్న విజయ్, తన రాజకీయ పార్టీ టీవీకే (తమిళగ వెల్లూత్తల కజగం)తో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ప్రకటించడం తమిళనాట చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రకటన కేవలం ఒక ఆశ కాదని, ప్రజల ఆకాంక్ష అని విజయ్ బలంగా నమ్ముతున్నారు. ఇంతటి ఆత్మవిశ్వాసానికి దారితీసిన అంశాలను లోతుగా పరిశీలిద్దాం.

–చరిత్ర పునరావృతమవుతుందా?

విజయ్ తన వాదనకు బలం చేకూర్చేందుకు గతంలోని ఉదాహరణలను ప్రస్తావించారు. 1967, 1977 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త పార్టీలు అధికార పార్టీలను ఓడించిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఈ వాదనలో కొంత నిజం లేకపోలేదు. తమిళనాడు రాజకీయ చరిత్రలో ప్రజలు కొత్త నాయకత్వాన్ని, కొత్త సిద్ధాంతాలను ఆదరించిన సందర్భాలు ఉన్నాయి. అన్నాదురై, ఎం.జి.ఆర్. వంటి నాయకులు ద్రవిడ ఉద్యమ నేపథ్యంతో రాజకీయాల్లోకి వచ్చి అద్భుత విజయాలు సాధించారు. అయితే ఆనాటి సామాజిక, రాజకీయ పరిస్థితులు నేటితో పూర్తిగా వేరు. అప్పుడు ద్రవిడ ఉద్యమం బలంగా ఉండి, ప్రాంతీయ ఆత్మగౌరవం అనే భావన బలంగా ఉండేది. నేడు రాజకీయ స్పృహ పెరిగి, సమస్యలు మరింత సంక్లిష్టంగా మారాయి.

–ప్రజల ఆశయం vs విజయ్ అభిప్రాయం

"ఇది కేవలం నా అభిప్రాయం కాదు, ఇదే ప్రజల ఆశయం" అని విజయ్ చెప్పడం అతని రాజకీయ వ్యూహంలో ఒక భాగం. సినీ తారగా విజయ్ కు ఉన్న ప్రజాదరణ, అభిమాన బలం అపారం. తమిళనాడులో అభిమానులు తమ నాయకులను దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఈ అభిమాన బలాన్ని ఓట్లుగా మలచుకోవాలనేది విజయ్ ప్రధాన లక్ష్యం. అయితే, అభిమానం ఓటుగా మారడానికి చాలా అంశాలు ప్రభావితం చేస్తాయి. కేవలం సినీ గ్లామర్ తో ఎన్నికల్లో గెలిచిన సందర్భాలు చాలా తక్కువ. ప్రజలు తమ నిజ జీవిత సమస్యలకు పరిష్కారాలను కోరుకుంటారు, కేవలం స్టార్ డంను కాదు.

–అన్నాదురై అడుగుజాడల్లో

అన్నాదురై రాజకీయ సిద్ధాంతాలను ప్రస్తావిస్తూ, ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి అవసరాలపై దృష్టి సారిస్తామని విజయ్ చెప్పడం సానుకూల పరిణామం. అన్నాదురై ప్రజా సమస్యలపై దృష్టి సారించి, వారి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేశారు. ఆయన ప్రజల మనిషిగా పేరు పొందారు. విజయ్ కూడా అదే మార్గంలో నడవాలని ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే అన్నాదురై కు ఉన్న సైద్ధాంతిక బలం, దశాబ్దాల రాజకీయ అనుభవం విజయ్ కు లేవు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి అన్నాదురై అనుసరించిన శైలిని, నిబద్ధతను విజయ్ ఎంతమేరకు ప్రదర్శిస్తాడన్నది ప్రశ్నార్థకం.

సాంకేతికతతో ప్రజా మద్దతు:



My TVK యాప్ ను ప్రారంభించడం విజయ్ ఆధునిక దృక్పథాన్ని సూచిస్తుంది. ఈ యాప్ ద్వారా కార్యకర్తలు ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకుని, పార్టీ ఆలోచనలను ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవచ్చని విజయ్ భావిస్తున్నారు. ఈ డిజిటల్ వ్యూహం నేటి కాలంలో చాలా ముఖ్యం. ఇది పార్టీకి తక్కువ సమయంలో విస్తృత ప్రచారం కల్పించడంలో సహాయపడుతుంది. అయితే, కేవలం సాంకేతికతతో ఓట్లను రాబట్టడం కష్టం. యాప్ ద్వారా ప్రజలతో సంభాషించడం ఒక ఎత్తైతే, వారి సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాలను చూపడం మరో ఎత్తు.

ఉద్యమంగా రాజకీయాలు

"ఇది కేవలం ఎన్నికల కోసం చేసే ప్రచారం కాదే, ఇది ప్రజల మధ్యకి వెళ్లే ఉద్యమం" అని విజయ్ స్పష్టం చేశారు. ఈ ప్రకటన విజయ్ రాజకీయ రంగ ప్రవేశాన్ని సీరియస్ గా తీసుకుంటున్నారని, కేవలం ఎన్నికల వరకు మాత్రమే కాకుండా, దీర్ఘకాలికంగా ప్రజల్లో పనిచేయాలని ఆయన కోరుకుంటున్నారని తెలియజేస్తుంది. ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తేనే ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని విజయ్ విశ్వసిస్తున్నట్లున్నారు. ఇది మంచి సూచన. విజయ్ రాజకీయ రంగ ప్రవేశం తమిళనాట ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆయనకున్న స్టార్ డం, అభిమాన బలం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజల్లోకి వెళ్లే ప్రణాళికలు సానుకూలంగానే కనిపిస్తున్నాయి. అయితే, రాజకీయాల్లో గెలుపు అనేది కేవలం వీటిపైనే ఆధారపడదు. బలమైన సిద్ధాంతాలు, స్పష్టమైన విధానాలు, ప్రజా సమస్యలపై నిబద్ధత, నాయకత్వ లక్షణాలు, పార్టీలోని క్రమశిక్షణ వంటి అనేక అంశాలు గెలుపును ప్రభావితం చేస్తాయి. గత అనుభవాలను పునరావృతం చేస్తానని విజయ్ చెబుతున్నా, నేటి రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారాయి. ఆయన ప్రజల నమ్మకాన్ని ఎంతమేరకు గెలుచుకుంటాడు, ప్రస్తుత రాజకీయ పార్టీలను ఎలా ఎదుర్కొంటాడు అన్నది 2026 ఎన్నికల్లో తేలుతుంది. "ఆత్మవిశ్వాసం" అనేది మంచిదే అయినా, "ఆచరణ"లో అది ఎంతవరకు ఫలిస్తుందో వేచి చూడాలి.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

న్యూఢిల్లీ, యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు- ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్ పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం.




ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు- నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు- ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు



నెల్లూరు,రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమిషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు- న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమిషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం



హైదరాబాద్, ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# రోహింగ్యాలు చొరబాటుదారులా..శరణార్థులా?

న్యూఢిల్లీ,రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం..



రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.

# తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

తిరుమల,రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్సులతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం



వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com